# జర్మనీ అవకాశాలపై దృష్టి






మంగళవారం 28 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# బకాయిల చెల్లింపుకు నోచుకోని కార్పొరేషన్!




మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర లోపాలు ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతున్నాయి.నగరానికి కీలక ఆదాయ వనరుగా ఉన్న దుకాణ సముదాయాలు, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా బకాయిల గుట్టలుగా పేరుకపోయాయి . మున్సిపల్ కార్పొరేషన్ లో వాటర్ ట్యాంక్ అనుకుని ఉన్న అద్దె దుకాణ సముదాయలతో పాటుగా మార్కెట్లోని అద్దె దుకాణ సముదాయాలు మొత్తం కలుపుకొని 58అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకాయిలు దాదాపు రూ.2 కోట్ల 84 లక్షలు రూపాయలు చేరుకోవడం గమనార్హం.2012లో అప్పటి పురపాలక సంఘం అధికారులు 25 సంవత్సరాల లీజుకు ఈదుకాణాలను టెండర్ ద్వారా కేటాయించారు.అప్పటి నుంచి ఇప్పటివరకు బకాయిల వసూళ్లలో ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. ఒప్పంద నిబంధనలు అమలు చేయడంలో విఫలమవడం, నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈపరిస్థితి ఏర్పడిందని స్పష్టమవుతోంది. సంవత్సరాలుగా అద్దెలు చెల్లించని వారిపై చర్యలు తీసుకోకపోవడం,అధికారుల బాధ్యతారాహిత్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది.

## ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి సామాజిక బాధ్యత గల షార్ట్ ఫిలింలను రూపొందించడం అభినందనీయము




ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి సామాజిక బాధ్యత గల షార్ట్ ఫిలింలను రూపొందించడం అభినందనీయమని మంచిర్యాల సిఐ ప్రమోద్ కొనియాడారు. మంచిర్యాలలో డబుల్ హెల్మెట్‌పై అవగాహనకు 'ఒక్కరికేనా రక్షణ' షార్ట్ ఫిలిం సోమవారం విడుదల చేశారు.

## కళ తప్పిన కాంగ్రెస్ కార్యాలయం



కార్యకర్తల సందడి మాయమై నిశ్శబ్దంగా మారిన కార్యాలయం

ఒకప్పుడు కిటకిటలాడిన కాంగ్రెస్ ఆఫీస్... ఇప్పుడు వెలవెల

# నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**బోథ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపిడిఓ రమేష్ అన్నారు. సోమవారం బోథ్ మండలం కౌట - బి గ్రామంలోనీ రైతు వేదిక లో నిర్వహించిన విద్యా - ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఓ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌట- బి గ్రామానికి చెంది సైబర్ సెక్యూరిటీ వింగ్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న బొమ్మకంటి సురేందర్ సామాజిక బాధ్యతగా తన గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు అండగా నిలవడం సంతోషదాయకమని అన్నారు. యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా ఒక లక్ష్యాన్ని విధించుకుని లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమించాలని అన్నారు. కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం వచ్చిన మూడు తరాలు మారిపోతాయనీ అన్నారు. చిన్న చిన్న ఓటమిలకే కుంగిపోవద్దని విజయం సాధించిన వరకు అలుపెరుగని కృషి చేయాలనీ సూచించారు. నైపుణ్యాలు ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆయన అన్నారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం బొమ్మకంటి సురేందర్ మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి తన వంతుగా ఏదో ఒకటి చేయాలనే తపనతో పోటీ పరీక్షలకు ప్రిఫేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఉపయోగపడే మెటీరియల్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపడతానని అన్నారు. గ్రామాభివృద్ధి కోసం తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. తెలంగాణ సైబర్



సెక్యూరిటీ బ్యూరో లో పనిచేస్తున్న ఆయన సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించారు. యువత ఆన్ లైన్ గేమ్స్ లకు బానిస కావద్దని వాటితో కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ లకు స్పందించి తమ వ్యక్తిగత వివరాలను చెప్పవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వాళ్ళని గుడ్డిగా నమ్మి వాళ్ళు చెప్పినట్లు చేయవద్దని అన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. అనంతరం పోటీ పరీక్షల నిపుణులు బద్దం పురుషోత్తం రెడ్డి, అల్లం సాయి కృష్ణ లు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి స్వామి, ఉప సర్పంచ్ ఇట్టేడి రమణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షకీల్, వీడీసీ అధ్యక్షుడు పిడుగు అశోక్ రెడ్డి, లింగం పల్లి సంతోష్, అబ్దుల్ రావుఫ్, వెండి సోమేష్, వెండి పృథ్వీ, రాజు, రమణ గౌడ్ లతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్మనీ అవకాశాలపై దృష్టి

## నైపుణ్యాలు, భాషా శిక్షణతో యువతను విదేశాలకు పంపాలి

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**రాష్ట్రంలోని చదువుకున్న యువతలో విదేశీ ఉపాధిపై ఆసక్తి పెంచేందుకు, ముఖ్యంగా జర్మనీ కు అవసరమైన నైపుణ్యాలు మరియు భాషా ప్రావీణ్యంతో పెద్ద సంఖ్యలో యువతను శిక్షణ ఇచ్చి విదేశాలకు పంపే దిశగా చర్యలు తీసుకోవాలని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. విజయవంత మైన ప్లేస్‌మెంట్‌లు ఇతర యువతను కూడా విదేశీ ఉద్యోగాల వైపు ఆకర్షిస్తాయని ఆయన అన్నారు.క్యాపాసిటీ బిల్డింగ్ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, "ట్రైనర్స్‌కు శిక్షణ" (ట్రైనింగ్ ది ట్రైనర్స్) అత్యంత అవసరమని మంత్రి చెప్పారు. భాషా బోధన కోసం నైపుణ్యం కలిగిన ట్రైనర్లను వెంటనే నియమించాలని, ముఖ్యంగా జర్మన్ భాషా శిక్షణను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ (తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ టామ్‌కామ్) బోర్డు సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో విదేశీ ఉపాధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది.జర్మనీలో నైపుణ్య కార్మికులు మరియు చదువుకున్న యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు., ఈ అవకాశాలను తెలంగాణ యువత వినియోగించు కునేలా టామ్‌కామ్ చురుగ్గా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను అందించే విశ్వసనీయ అధికారిక సంస్థ టామ్‌కామ్ అని ఆయన స్పష్టం చేశారు.గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్



-- జీసీసీ) దేశాల్లో కార్మికుల నియామకాలపై జరుగుతున్న చర్యల గురించి అధికారులు మంత్రికి వివరించారు. విదేశాల్లో పనిచేస్తున్న కార్మికుల నుంచి నిరంతరం అభిప్రాయాలను సేకరించి, నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు.ప్రతి దేశానికి ప్రత్యేకమైన సంస్కృతి ఉంటుందని, ఆ దేశాల సంస్కృతిపై కూడా యువతకు అవగాహన కల్పించేలా శిక్షణ ఇవ్వాలని మంత్రి సూచించారు. టామ్‌కామ్ ద్వారా శిక్షణ మరియు నియామకాల విషయంలో లక్ష్యాధారిత ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.టామ్‌కామ్ పనితీరును, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచాలని, విదేశీ ఉపాధి కార్యక్రమాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి అన్నారు.రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ లక్ష్యాన్ని సాధించడానికి అవసర మైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

## గంజా గస్తి బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జానకీ షర్మిల.




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 27 ,( ప్రజాజ్యోతి ).** గంజా గస్తీ బ్యానర్ను జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. గంజా వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, గంజా వినియోగం రవాణా విక్రయాలపై కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. యువతను గంజా వంటి మాదక ద్రవ్యాలనుంచి దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని ఎస్పీ అన్నారు.

## ఈత రాక యువకుడు మృతి



**సారంగాపూర్, ఏప్రిల్ 27,ప్రజా జ్యోతి** వైకుంఠపుర్ గ్రామానికి చెందిన సతేల్లి సాయి ప్రసాద్, వయస్సు : 23 సం, ఆయన గ్రామానికి చెందిన స్నేహితులతో కలిసి మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ధోనిగమ్ వాగులో స్నానం చేయడానికి వెళ్లి ఈత రాక ప్రమాదవశత్తు నీటిలో మునిగి చనిపోయాడని మృతుడి తండ్రి సాయన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,మృతదేహమును ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్మల్ కి తరలించమని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## గాంజా రవాణా, విక్రయం చేస్తే చర్యలు తప్పవు ఎస్సై శ్రీకాంత్



**సారంగాపూర్, ఏప్రిల్ 27,ప్రజా జ్యోతి** నిర్మల్ జిల్లా ఎస్పీ డా, జానకీ షర్మిల ఐపీస్ ఆదేశాల మేరకు "గంజా గస్తీ" లో భాగంగా జాం గ్రామములో గంజాయి -నివారణ పైన అవగాహన కార్యక్ర మం పోలీస్‌లు నిర్వహించరు.ఈ కార్యక్రమంలో గంజాయి అల వాటు వలన కలిగే నష్టాల గురించి ఎస్సై సల్ల శ్రీకాంత్ అవ గాహన కల్పించారు. తల్లితండ్రులు పిల్లల పైన దృష్టి సారించి, వారి కదలికల పైన నిఘా ఉంచాలని,గంజాయి రవాణా గురించి ఎలాంటి సమాచారం అయిన వెంటనే పోలీస్ లకి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిసిఆర్బి యస్.ఐ సంజీవ్, భరోసా యస్.ఐ సుమాంజలి, జాం సర్పంచ్ కరిపే రవళి విలాస్, గ్రామ ప్రజలు,యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొనాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సొనాల ఏప్రిల్ 27: (ప్రజాజ్యోతి) తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 25 వసంతాలు పూర్తి చేసుకొని 26వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభసందర్భంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం సొనాల మండల కేంద్రంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొనాల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చిన్నయ్య పార్టీ జెండాను ఎగరవేసి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా స్థాపించబడిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి,ప్రకాష్,వార్డు సభ్యులు తుల హరీష్ బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్**



కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అన్నారు. అనంతరం అర్జీదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండలం ఇందాని గ్రామానికి చెందిన బోర్కుటే భారతి తనకు ఒంటరి మహిళ పించను మంజూరి గురించి ధరఖాస్తు. కాగజ్ నగర్ పట్టణం నౌగాం బస్తీకి చెందిన ఇమాంబీ తనకు వితంతువు పించను మంజూరి గురించి దరఖాస్తు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెడిన కుమ్రం నిర్మల తమకు పూర్వీకుల నుండి వచ్చిన భూమిని ఇతరులు ఆక్రమించి సాగు చేస్తున్నందున చర్యలు తీసుకొనుట గురించి ధరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన వైరాగడే లక్ష్మి తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి రైతు బంధు యిప్పించుట కొరకు ధరఖాస్తు. తిర్యాణి మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన రంగు కిరణ్ తమ భూమిని కొలతలు చేయుట గురించి ఆసిఫాబాద్ మండలం వావుడం గ్రామానికి చెందిన మడావి రాంబాయి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి కాగజ్ నగర్ మండలం ఈస్ గాం గ్రామానికి చెందినా పరంజిత్ తనకు సదరశీ సర్టిఫికెట్టు ఇప్పించుట గురించి ధరఖాస్తు ప్రజావాణి కార్యక్రమములో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



సారంగాపూర్, ఏప్రిల్ 27,ప్రజా జ్యోతి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్త మాజీ సర్పంచ్ దేవిశంకర్ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేసి ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , లక్ష్మి నారాయణ గౌడ్,మోతే వారి లక్ష్మణ్,గణేష్,తిరుమల్,ప్రశాంత్,దరివంగ శ్యామ్ రెడ్డి,నర్సయ్య, శ్రీధర్ ధనుంజయ్, ప్రవీణ్ లక్ష్మణ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికకు 30న మండల స్థాయి ఇంటర్వ్యూలు



జన్నారం,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి) ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ 2025–26 కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం మండల స్థాయి ఇంటర్వ్యూలను ఈనెల 30న నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.30వ తేది గురువారం ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, జన్నారంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని,ఈ ఇంటర్వ్యూకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, మండల స్థాయి కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:



రామకృష్ణాపూర్,ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామకృష్ణాపూర్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ గుడిసెల సంధ్యారాణి రాజా రమేష్ పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజీవ్ చౌక్, రామాలయం సహా పలు వార్డుల్లో జెండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, కౌన్సిలర్లు జంజుపల్లి శశి కుమార్, వెనంక శ్రీనివాస్, బొమ్మ భూమయ్య గౌడ్, కొప్పి రాజశేఖర్, ఆర్నె సంధ్య రాణి, కృపానందం , రంగ లక్ష్మి, బబ్బర స్వర్ణ లత, మాజీ కౌన్సిలర్లు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



నేరడిగొండ, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి:: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని కుమారి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ అధ్యక్షులు వి.ఎన్. రాజేశ్వర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గతిని, రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణను దేశానికే మార్గదర్శిగా నిలిపారని వారు పేర్కొన్నారు. కేసీఆర్ దార్శనికతతోనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గడ్డం భీమ్ రెడ్డి, పార్టీ నాయకులు కమలాకర్ రెడ్డి, చంద్రశేఖర్, పుట్టవతి శ్రీనివాస్, అలకంటి శ్రీనివాస్, చంద్ర, సోమ్రావ్, అరుణ్ గౌడ్, పరమేశ్వర్, నీలకంటేశ్వర్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**-వసతుల కల్పనపై సూచనలు**



నేరడిగొండ, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :మండలంలోని చించోలి గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ) పనులను లఖంపూర్ గ్రామ సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని తెలుసుకున్న ఆమె, కూలీలకు పలు సూచనలు చేశారు.ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. పని ప్రదేశంలో షెడ్ నెట్లు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత పెరగకముందే పనులు ముగించుకోవాలని పేర్కొంటూ, ఉదయం 6 గంటలకే మొదటి ఫోటో (మొదటి సెషన్) తీసుకోవాలని, అనంతరం ఉదయం 10 గంటల వరకు పనులు నిర్వహించి రెండో ఫోటో (సెకండ్ క్యాప్చుల్) తీసుకున్న తర్వాతే ఇంటికి వెళ్లాలని కూలీలకు వివరించారు. నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేసి ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్ను గ్రామస్తులు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ. సునీల్ కుమార్, గ్రామ పటేల్ దుర్వ లాలురామ్, పెందూర్ దేవుబాయ్, వార్డు సభ్యులు ఆత్రం ప్రవీణ్, వివిధ పార్టీల నాయకులు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రామచంద్ర రావు చిన్ననాటి నుంచే విద్యార్థి సమస్యలపై పోరాటాలు

## ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నేడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవంతమైన నాయకత్వం

### మంచిర్యాల నగరంలో ఘనంగా రామచంద్ర రావు పుట్టినరోజు వేడుకలు

**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు చిన్ననాటి నుంచే విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేస్తూ, ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నేడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా విజయవంతంగా నాయకత్వాన్ని వహిస్తున్నారని పార్టీ నాయకులు తెలిపారు. రామచంద్ర రావు 68వ పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల నగరంలోని ఆనంద నిలయంలో బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిల్లలతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ మహిళలు మరియు పిల్లలతో కలిసి పుట్టినరోజు జరుపుకుని పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తులా మధుసూదన్ రావు, కాశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ రామచంద్ర రావు చిన్ననాటి నుంచే విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసి, అనేక కష్టాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. సాధారణ ప్రజలతో ఎల్లప్పుడూ కలిసిపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అందరూ ఆయనకు మద్దతుగా నిలబడి, పార్టీ



ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాసమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేయాలని సూచించారు. రామచంద్ర రావు నాయకత్వంలో రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో ప్రముఖ న్యాయవాదిగా కూడా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాశెట్టి నాగేశ్వరరావు, తులా మధుసూదన్‌రావు, బొలిశెట్టి తిరుపతి, బానోతు దాస్య నాయక్, లింగన్నపేట విజయ కుమార్, కాంతాల శ్రీనివాసరెడ్డి, శ్రీధర్, ఆనంద నిలయం సభ్యులు, సదానందం, పిల్లలు, వృద్ధ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి సామాజిక బాధ్యత గల షార్ట్ ఫిలింలను రూపొందించడం అభినందనీయము

### మంచిర్యాల సిఐ ప్రమోద్

### మంచిర్యాలలో డబుల్ హెల్మెట్‌పై అవగాహనకు 'ఒక్కరికేనా రక్షణ' షార్ట్ ఫిలిం విడుదల







**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజల్లో అవగాహన కల్పించే ఇలాంటి సామాజిక బాధ్యత గల షార్ట్ ఫిలింలను రూపొందించడం అభినందనీయమని మంచిర్యాల సిఐ ప్రమోద్ కొనియాడారు. మంచిర్యాలలో డబుల్ హెల్మెట్‌పై అవగాహనకు 'ఒక్కరికేనా రక్షణ' షార్ట్ ఫిలిం సోమవారం విడుదల చేశారు. కాసిపేట మండలంలోని కోమటిచేను గ్రామానికి చెందిన దుర్గం అరుణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ షార్ట్ ఫిలిం సి సి పిక్చర్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలైంది. బైక్‌పై ఇద్దరు ప్రయాణిస్తున్నప్పుడు ఇద్దరూ హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడమే ఈ చిత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఒక్కరు మాత్రమే హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం సంభవించినప్పుడు మరొకరికి ప్రాణాపాయం కలగవచ్చని, డబుల్ హెల్మెట్ ఉపయోగించడం ద్వారా ఇద్దరూ సురక్షితంగా బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చిత్రంలో చూపించారు. చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని ఎంతటి దుఃఖంలోకి నెట్టేస్తుందో భావోద్వేగంగా ప్రతిబింబించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమైందని సిఐ పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో హెల్మెట్ ధరించడంపై నిర్లక్ష్యం ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు ప్రాణాపాయానికి దారితీస్తాయని, నాణ్యమైన హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. హెల్మెట్‌ను కేవలం జరిమానా భయంతో కాకుండా వ్యక్తిగత భద్రత కోసం ధరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే రాత్రి సమయంలో, వర్షాకాలంలో డ్రైవింగ్ చేసే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, వేగాన్ని నియంత్రణలో ఉంచాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ప్రతి కుటుంబం తమ సభ్యుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు ముందుకు రావాలని, భద్రతను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ షార్ట్ ఫిలింలో కథ, ఎడిటింగ్, దర్శకత్వం దుర్గం అరుణ్ కుమార్ నిర్వహించగా, కెమెరామెన్‌గా దుర్గం వినోద్ పనిచేశారు. నటీనటులుగా బి. భగీరథ రెడ్డి, నిర్మల, అరుణ్, రవీందర్ నటించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ మీడియా వర్క్స్‌కు చెందిన దుర్గం విజయ్, దుర్గం వినోద్, కొప్పర్తి సురేందర్, అనిల్, రాజేష్, సురేష్ కంపెల తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

తహసీల్దార్‌కు బీఆర్ఎస్ వినతి



**జన్నారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలో ఇప్పటివరకు ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, వెంటనే రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బక్కయ్యకు వినతి పత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లు ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు సిటిమల భరత్ కుమార్, దాసరి శ్రీను, చెట్పల్లి సత్యం, ఒళ్లాల నరస గౌడ్, నాసాని రాజన్న, ఐలవేణి రవి, నరసింహులు, శ్రీధర్, దుమల ఎల్లయ్య(రెడ్డి), రాజన్న భూతం శీను మహేష్, లక్ష్మీనారాయణ, ప్రభుదాస్ ఉన్నారు.

## జన్నారంలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జన్నారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)** బి.ఆర్ ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రోజున మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనలో, రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ పాత్రను కొనియాడారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, నాయకులు సిటిమల భరత్ కుమార్, దాసరి శ్రీను, చెట్పల్లి సత్యం, ఒళ్లాల నరస గౌడ్, నాసాని రాజన్న, ఐలవేణి రవి, నరసింహులు, శ్రీధర్, దుమల ఎల్లయ్య(రెడ్డి), రాజన్న భూతం శీను మహేష్, లక్ష్మీనారాయణ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకు వినతి పత్రం

**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు సంబంధించిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మేయర్ ధర్ని మధుకు కార్మికులు సోమవారం కార్పొరేటర్, సంఘం గౌరవాధ్యక్షులు సుధామల హరికృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, తమకు రావలసిన సబ్బులు, నూనె, బట్టలు, చెప్పులు, బ్లౌజులు వంటి అవసరమైన సామగ్రిని తక్షణమే అందించాలని కోరారు. అలాగే ఎండాకాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో టోపీలు కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా 2018 నుండి 2026 వరకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరగా, మేయర్ స్పందిస్తూ గౌరవ ఎమ్మెల్యే మంచిర్యాలకు రాగానే 1.50 కోట్లు కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే విలీన గ్రామాల కార్మికులకు సమాన వేతనం 17,వేల 600 ఇవ్వాలని కోరగా, వచ్చే నెల కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి జూన్ లేదా జూలై నెల నుంచి అమలు చేస్తామని తెలిపారు. వేసవికాలం తీవ్రతను



దృష్టిలో ఉంచుకుని పని దినాల్లో గంట ముందుగా, అనగా మధ్యాహ్నం 12 గంటల వరకు పనిలో మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలపై స్పందించిన మేయర్‌కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు సుదమల్ల హరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సోహిల్ ఖాన్, నస్పూర్ అధ్యక్షులు కొయ్యల వెంకటి, విలీన గ్రామాల అధ్యక్షులు చిప్పకుర్తి అశోక్, క్యాషియర్ ఆవుల శ్రీనివాస్, గణేష్, రమేష్, లింగయ్య, గౌరవ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిల చెల్లింపుకు నోచుకోని కార్పొరేషన్!

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్27(ప్రజాజ్యోతి)**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర లోపాలు ఒక్కొక్కటిగా బహిర్గతం అవుతున్నాయి. నగరానికి కీలక ఆదాయ వనరుగా ఉన్న దుకాణ సముదాయాలు, ప్రస్తుతం అధికారుల నిర్లక్ష్యం కారణంగా బకాయిల గుట్టలుగా పేరుకపోయాయి . మున్సిపల్ కార్పొరేషన్ లో వాటర్ ట్యాంక్ అనుకుని ఉన్న అద్దె దుకాణ సముదాయలతో పాటుగా మార్కెట్లోని అద్దె దుకాణ సముదాయాలు మొత్తం కలుపుకొని 58అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకాయిలు దాదాపు రూ.2 కోట్ల 84 లక్షలు రూపాయలు చేరుకోవడం గమనార్హం. 2012లో అప్పటి పురపాలక సంఘం అధికారులు 25 సంవత్సరాల లీజుకు ఈదుకాణాలను టెండర్ ద్వారా కేటాయించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు బకాయిల వసూళ్లలో ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. ఒప్పంద నిబంధనలు అమలు చేయడంలో విఫలమవడం, నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈపరిస్థితి ఏర్పడిందని స్పష్టమవుతోంది. సంవత్సరాలుగా అద్దెలు చెల్లించని వారిపై చర్యలు తీసుకోకపోవడం,అధికారుల బాధ్యతారాహిత్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. గత నెల మార్చి 30న నిర్వహించిన 31 అద్దె దుకాణాల టెండర్ ప్రక్రియలో వ్యాపారులు ఒక్కరు సైతం పాల్గొనకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మున్సిపల్ కార్పొరేషన్‌కు రెంటల్ ఆదాయం,ట్రేడ్ లైసెన్సులు, ఆస్తి పన్నుల చెల్లింపు,బిల్డింగ్ పర్మిషన్ అనుమతులు వంటి అనేక ఆదాయ వనరులు ఉన్నప్పటికీ వాటిని సమర్థంగా వినియోగించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఈనిర్లక్ష్యం నేరుగా నగర అభివృద్ధిని కుంటు పడేలా పాత్ర నిర్వహిస్తుంది. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సమకూర్చడంలో




అధికారులు విఫలం అవుతున్నారని నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం బకాయిల సమస్యగా తీసుకోవడం సరికాదాని,ఇది పరిపాలనా వైఫల్యం, బాధ్యతారాహిత్యంతో పాటుగా వ్యవస్థలో పారదర్శకత లోపానికి నిదర్శనం. ప్రజల పన్నుల చెల్లింపుతో కొనసాగే కార్పొరేషన్ ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి. డిఫాల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించి, వ్యాపారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాలి. ఆదాయ వనరులను సమర్థంగా వినియోగించి,నగర అభివృద్ధిని గాడిలో పెట్టాలి. లేనిపక్షంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆర్థికంగా బలహీనపడటమే కాకుండా నగర అభివృద్ధి పూర్తిగా స్థంభించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## గూడెం గుట్టలో భక్తుల సౌకర్యార్థం పిండిగిర్ని విరాళం



**దండేపల్లి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో భక్తులకు అందించే లడ్డు ప్రసాదం తయారీకి మరింత వెసులుబాటు కలిగింది. ప్రసాదం తయారీలో భాగంగా శనగపప్పును దేవస్థానం స్టోర్ వద్దనే పిండి పట్టించే విధంగా జన్నారంకు చెందిన శ్రీ గోలి శ్రీనివాస్ – విజయ దంపతులు ఒక పిండిగిర్నిని ఆలయానికి విరాళంగా అందజేశారు. సోమవారం ఉదయం దేవస్థాన వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చారణల మధ్య దాతల చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ పిండిగిర్నిని ప్రారంభించారు. ఇప్పటివరకు లడ్డు ప్రసాదం కోసం బయట పిండి పట్టించాల్సి వచ్చేదని, ఇకపై ఆలయ ప్రాంగణంలోనే స్వచ్ఛమైన రీతిలో పిండి సిద్ధం చేసుకోవచ్చని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ పిండిగిర్ని విలువ సుమారు 65,000/– రూపాయలు ఉంటుందని దాత శ్రీనివాస్ తెలిపారు. స్వామివారి సేవలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు, కార్యాలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## విధుల్లో ఆరోగ్యం ముఖ్యం :పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

### ఎండాకాలంలో ట్రాఫిక్ సిబ్బంది రక్షణకు చలువ కళ్లద్దాల పంపిణీ



**మంచిర్యాల,27,, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):**రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎండాకాలంలో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ఎండ వేడిమి నుండి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వహించే సమయంలో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చలువ కళ్లద్దాలను అందజేస్తున్నామని తెలిపారు. విధుల పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి ప్రభావం నుండి రక్షణ పొందేందుకు తరచుగా ఎక్కువగా నీళ్లు త్రాగాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్.ఐ.రమేష్, ఎస్.ఐ.హరిశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన అవసరం


ఎస్.ఐ. హైమ

**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా భీమారం గ్రామంలో 'షీ టీమ్స్' ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను పురస్కరించుకొని సోమవారం ఈ సదస్సు జరిగింది. మహిళలు, పిల్లల భద్రత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్.ఐ. హైమ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పిల్లల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మహిళలు వేధింపులకు గురైతే వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, బాధితులు భయపడకుండా ముందుకు రావాలని హామీ ఇచ్చారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో జరిగే మోసాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం కీలకమని పేర్కొన్నారు. మహిళలు,



పురుషులు సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించడం ద్వారా సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్యగా పేర్కొన్నారు. ఇవి ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని చెప్పారు. చట్టపరంగా బాల్య వివాహాలు నిషేధించబడినవని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు జరగకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలపై సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, భీమారం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ సత్తెమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొరాయిస్తున్న బిల్లింగ్ మిషన్లు



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** మంచిర్యాల మున్సి పల్ కార్పొరేషన్‌లో పన్నుల చెల్లింపుపై ప్రజల ఉత్సాహం పెరిగినా, అందుకు సరిపడ సౌకర్యాలు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎర్లీ బర్డ్ స్కీమ్‌లో భాగంగా 5 శాతం రిబేట్ ఇవ్వడం వల్ల ముందుగానే పన్నులు చెల్లించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రజలు అధిక సంఖ్యలో కార్పొరేషన్ కార్యాలయాలకు వస్తున్నారు. కాని బిల్లింగ్ ట్యాక్స్ చెల్లింపుల కోసం ఏర్పాటు చేసిన మెషిన్లు సరిపడా లేకపోవడం లేదా సక్రమంగా పని చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో మెషిన్లు మొరాయించడం, సర్వర్ సమస్యలు తలెత్తడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో చెల్లింపులు ఆలస్యమవుతున్నాయి. ఎర్లీ బర్డ్ స్కీమ్ కు ఇంకా కేవలం మూడు రోజులు మాత్రమే గడువు మిగిలి ఉండటంతో, చివరి నిమిషంలో మరింత రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రజలు ముందుగానే వచ్చి చెల్లింపులు పూర్తి చేసుకోవాలని ప్రయత్నిస్తున్నా, సౌకర్యాల లోపం కారణంగా సమయం వృథా అవుతోంది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగాఅదనపు బిల్లింగ్ ట్యాక్స్ మెషిన్లు ఏర్పాటు చేయడం, సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించడం, ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహించడం, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం ఇలాంటి చర్యలు తీసుకుంటే ప్రజలకు సౌలభ్యం కలిగించడమే కాకుండా కార్పొరేషన్ ఆదాయం కూడా పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**జైపూర్, ఏప్రిల్ 27:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అరవింద్ రావు పార్టీ జెండాను ఆవిష్కరించగా శెట్టిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మేడి రవి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో నిలిపిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కే చెందుతుందని పేర్కొన్నారు. పార్టీ 26 ఏళ్ల ప్రస్థానంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందని వ్యవసాయం పరిశ్రమలు ఐటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. 24 గంటల కరెంట్, రైతు బంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్ బతుకమ్మ చీరలు రంజాన్ కానుక వంటి పథకాలతో సంక్షేమంలో కొత్త దిశను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజయ్య, మేడి తిరుపతి, ముదిగుంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్షా సమావేశం

: ఎంపీ వంశీకృష్ణ హాజరు



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో నిర్వహించిన 'సంఘటన్ సృజన్ అభియాన్' సమీక్షా సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. ఇతర ఎంపీలు, డీసీసీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, బూత్ స్థాయిలో కేడర్‌ను చురుకుగా పనిచేయించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని అన్నారు. 'సంఘటన్ సృజన్ అభియాన్' ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలపడుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు.

## పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం రోజున చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్‌లో ఉన్న పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, బ్యాంక్ ఖాతా, జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 4 వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో కార్యక్రమం

**మంచిర్యాల, 27,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ "జై తెలంగాణ -- జై కేసీఆర్" నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4 వ ఐదవ డివిజన్లలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దార్శనికుడు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆశయాలను సాధించిన పార్టీ అని తెలిపారు. పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ బడికె లక్ష్మీ, గజం ఎల్లయ్య, రఫీ ఖాన్, ఫైటర్ రమేష్, కావటం కృష్ణ, మైనారిటీ నాయకుడు ఎస్.కె. నియాజుద్దీన్, పర్ల పెల్లి సారయ్య, యువజన నాయకులు బింగి సదానందం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ, కేసీఆర్ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు న్యాయం జరగదని గుర్తించి తన పదవులకు రాజీనామా చేసి, నీళ్లు--నిధులు--నియామకాల అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. 2001 ఏప్రిల్ 27న పార్టీని స్థాపించి, తెలంగాణ సాధన కోసం ఉద్యమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించి ప్రారంభించిన ఉద్యమం ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కేసీఆర్ నాయకత్వం చరిత్రాత్మకమని కొనియాడారు.

# బుద్ధ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### మే 1న సెలవు ప్రకటించాలని వివిధ సంఘాల డిమాండ్

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27:** **ప్రజా జ్యోతి** బుద్ధ జయంతి రోజైన మే 1న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి, అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లుంబినీ దీక్షా భూమిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అనేకమంది సంఘ సంస్కర్తల జయంతులకు, సాంప్రదాయ పండుగలకు సెలవులు ప్రకటించి అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. ప్రపంచ శాంతిదూత గౌతమ బుద్ధుని జయంతిని కూడా అధికారికంగా నిర్వహించి, సెలవు దినంగా ప్రకటించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం



జిల్లా ప్రధాన కార్యదర్శి చునార్కార్ తుకారాం, అంబేద్కర్ సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసదే ప్రశాంత్, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జాదే సంతోష్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఉప్రె వినేష్, ఆర్పీఐ జిల్లా నాయకుడు దుర్గం శ్యామ్‌రావు, సమతా సొసైటీ రాష్ట్ర నాయకుడు దొంగ్రే ప్రవీణ్, భీమ్ సేన్ జిల్లా అధ్యక్షుడు చునార్కార్ రాజు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ తారు నగ్రారే, సభ్యులు దత్తు శంకర్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు

# నేరడిగొండలో మిన్నంటిన బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**నేరడిగొండ, ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి::** భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్ ) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేరడిగొండ మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు అల్లూరి శివారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ క్రమశిక్షణ గల సైనికుల్లా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డితో పాటు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు: నీలిమ రవీందర్ రెడ్డి



(సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు),మహేందర్ రెడ్డి, (బుద్దికొండ సర్పంచ్),గులాబ్ సింగ్(నేరడిగొండ ఉప సర్పంచ్) రాథోడ్ సజన్, గణేష్ జాదవ్(మాజీ ఎంపీపీలు) దేవేందర్ రెడ్డి (మాజీ ఉప సర్పంచ్) ,మాజీ ప్రజా ప్రతినిధులు:జహీర్, విలాస్, నారాయణ, సుజిల్. ముఖ్య నాయకులు సురేందర్, సాబ్లే సంతోష్ సింగ్, ప్రదీప్, శ్రీను, పురుషోత్తం, తిరుపతి, జితేందర్, రాంకుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి మంచిర్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరియు పనుల పురోగతిపై హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పనులను నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వెడ్మ బొజ్జు, పాయల శంకర్, రామారావు పటేల్, పాల్వాయి హరీశ్ బాబు, రెవెన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**–తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు**

**–దండేపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు శ్రీనివాస్**



**దండేపల్లి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం జరిగి విజయవంతంగా 24 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాలుపంచుకున్నాయి. ముందుగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రయోజనాలే ధ్యేయంగా పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజల పక్షాన నిలబడి పోరాడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణతో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై విస్తృత ప్రచారం అవసరం

**సమాచార హక్కు వికాస సమితి**

**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం, 2005 అమలులో పారదర్శకత పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సమాచార హక్కు వికాస సమితి సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార హక్కు చట్టం కీలకమైనదైనా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ చట్టంపై సరైన అవగాహన లేకపోవడం ఆందోళనకరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అవగాహన శిబిరాలు, మీడియా ప్రచారాలు, గ్రామ స్థాయి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సమాచార హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. మంచిర్యాల జిల్లా సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పీఐఓ), మొదటి అప్పిలేట్ అథారిటీ వివరాలతో కూడిన బోర్డులు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. కార్యాలయాల ఫోన్ నంబర్లు, ఇతర సంప్రదింపు వివరాలు ప్రజలకు సులభంగా కనిపించేలా ఉంచాలని సూచించారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి శాఖకు సంబంధించిన కీలక సమాచారాన్ని బోర్డుల రూపంలో మరియు అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని, ప్రతి కార్యాలయంలో డిజిటల్ విధానంలో (ఆన్‌లైన్/కంప్యూటర్ ద్వారా) సమాచారాన్ని అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం, 2005 లోని సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కాసర్ల శ్రీనివాస్ గుర్తుచేశారు. విద్యా కార్యక్రమాలు, శిక్షణలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ఈ బాధ్యతను ప్రభుత్వం సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే ప్రభుత్వ పనితీరులో పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గి, ప్రజలకు సేవలు వేగంగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల పై సూచనలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణలోకి తీసుకుని అమలు చేయాలని సమాచార హక్కు వికాస సమితి తరఫున కాసర్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

**పోస్టర్లు విడుదల చేసిన వివిధ సంఘాలు**



**–ఆసిఫాబాద్, ఏప్రిల్ 27: ప్రజా జ్యోతి** ఈనెల 29న కెరామేరి మండలం గోయగాం గ్రామంలో జరగనున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సెంటర్ కమిటీ, సమతా సైనిక్ దళ్, భీమ్ సేన, సమతా సొసైటీ సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని లుంబినీ దీక్షా భూమిలో నిర్వహించిన కార్యక్రమంలో వీరంతా కలిసి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చిన్న పల్లెటూరైన గోయగాంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి గాయకులు, బాలీవుడ్ సినిమా కళాకారులు కూడా హాజరవుతున్నారని, వారితోపాటు జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని విగ్రహ నిర్మాణ కమిటీ, అంబేద్కర్ సెంటర్ కమిటీ, సమతా సొసైటీ, భీమ్ సేన సభ్యులు పిలుపునిచ్చారు

# బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**: టీఎన్టీయూసీ నేతలు**



**మంచిర్యాల, 27,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సింగరేణి కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని టీఎన్టీయూసీ నాయకులు సందర్శించారు. ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, కార్మికులు మరియు రోగులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణి రామ్ సింగ్ మాట్లాడుతూ ఆసుపత్రిని పునరుద్ధరించి, అన్ని రకాల వ్యాధులకు అవసరమైన డాక్టర్లను నియమించాలని పలుమార్లు పోరాటాలు జరిగినప్పటికీ పరిస్థితిలో మార్పు లేదని అన్నారు. ఉన్నతాధికారులు సందర్శించినా సమస్యలు యథాతథంగానే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో ఆసుపత్రిలో తీవ్ర మంచినీటి కొరత నెలకొని, సిబ్బంది, రోగులు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చెడిపోయిన సబ్‌మర్సిబుల్ మోటారును తాత్కాలికంగా మరమ్మతు చేసి నడుపుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడంలో యాజమాన్యం విఫలమైందని విమర్శించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో కొత్త మోటారు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే డిజిటల్ ఎక్స్‌రే యంత్రం పనిచేయకపోవడంతో రోగుల నిర్ధారణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పలుమార్లు పై అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికులతో చర్చించిన సందర్భంగా మెడికల్ బోర్డు సంబంధిత ఫైళ్లు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండి, ఫిట్‌నెస్ లేదా మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కార్మికులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రి కార్మికులకు గృహ వసతి లేకపోవడంతో అధిక అద్దెలు చెల్లిస్తూ ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోందని చెప్పారు. స్టేషన్ రోడ్ కాలనీలో కార్మికేతరులు అక్రమంగా నివసిస్తుండగా, హక్కుదారులైన కార్మికులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటిపై సత్వర చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్, సీఎంఓ, జీఎంలను కోరారు. ఈ కార్యక్రమంలో టి. మణి రామ్ సింగ్, బొల్లు మల్లయ్య, గజ్జి దర్గయ్య, గైని తిరుపతి, కొత్తూరి నారాయణ, జి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు తెరవాలని రాస్తారోకో

**ముత్యంపేట బ్రిడ్జి వద్ద రోడ్డుపై బైఠాయింపు**

**స్తంభించిన రాకపోకలు.. హామీతో ధర్నా విరమణ**



**దండేపల్లి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి ):** వడ్లు, మొక్కజొన్న రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దండేపల్లి మండలంలో భారీ నిరసన చేపట్టారు. మండలంలోని రైతుల నుంచి పంట ఉత్పత్తులను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ముత్యంపేట బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు, రైతులు బైఠాయించారు.

**భారీగా ట్రాఫిక్ జామ్..**

రైతుల ఆందోళనతో ముత్యంపేట బ్రిడ్జి పరిసరాల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న దండేపల్లి ఎస్ఐ తహసీనుద్దీన్ తన సిబ్బందితో అక్కడికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ అక్కడి నుంచే ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడారు. నేటి (మంగళవారం) నుంచే కొనుగోలు కేంద్రాల్లో సేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామని ఎమ్మార్వో హామీ ఇవ్వడంతో నాయకులు తమ నిరసనను విరమించారు.

**పాల్గొన్న ముఖ్య నేతలు:**

ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్, ముత్తె అనిల్, మాజీ మండల అధ్యక్షుడు బోడకుంటి వెంకటేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బెడద సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు నాయకులు కర్ణాల కిషన్, వల్లంబట్ల శ్రీనివాస్, చుంచు గిరిధర్, ముత్తె వెంకటేష్, పత్తిపాక శ్రీనివాస్, మొండయ్య, బుచ్చన్న, హరీష్, స్వస్తిక్, ప్రసాద్, గురువయ్య మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన మంచిర్యాల జిల్లా విద్యార్థులు



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తొమ్మిదవ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో మంచిర్యాల జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. ఈ విషయాన్ని మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. క్యాడెట్ బాలుర విభాగం అండర్ 61 కిలోల ఫైటింగ్‌లో మోక్షిత్ బంగారు పతకం సాధించాడు. అండర్ 41 కిలోల ఫైటింగ్ విభాగంలో శ్రీవాస్తవ, జెస్విత్ కాంస్య పతకాలు అందుకున్నారు. అండర్ 36 కిలోల ఫైటింగ్‌లో దేవర్శిస్ కాంస్య పతకం గెలుచుకున్నాడు. సబ్ జూనియర్ బాలుర అండర్ 35 కిలోల ఫైటింగ్ విభాగంలో దీమాన్ రజత పతకం సాధించాడు. అదేవిధంగా సబ్ జూనియర్ బాలికల అండర్ 36 కిలోల ఫైటింగ్‌లో విజ్ఞ శ్రీ రజత పతకం గెలుచుకుంది. క్యాడెట్ బాలికల అండర్ 33 కిలోల విభాగంలో ఆరాధ్య కాంస్య పతకం సాధించింది. అండర్ 36 కిలోల ఫైటింగ్ విభాగంలో హ్రీద్య కాంస్య పతకం అందుకుంది. అలాగే క్యాడెట్ బాలికల అండర్ 41 కిలోల ఫైటింగ్ విభాగంలో అవంతిక కాంస్య పతకం సాధించింది. పతకాలు సాధించిన విద్యార్థులను మంచిర్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు అక్కల రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మెయిన్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ తప్పిన కాంగ్రెస్ కార్యాలయం

### కార్యకర్తల సందడి మాయమై నిశ్శబ్దంగా మారిన కార్యాలయం

### ఒకప్పుడు కిటకిటలాడిన కాంగ్రెస్ ఆఫీస్... ఇప్పుడు వెలవెల

### నాయకత్వం లోపంతో వెలవెలబోతున్న కాంగ్రెస్ కార్యాలయం

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** చైతన్యానికి ప్రతీకగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇప్పుడు నిర్మానుష్యంగా మారింది. గతంలో కార్యకర్తల రాకపోకలతో కళకళలాడిన ఈ కార్యాలయం ప్రస్తుతం మూతపడిన షట్టర్లతో వెలవెలబోతూ కనిపిస్తోంది. గుర్నూలే నారాయణ మండల అధ్యక్షుడిగా ఉన్న కాలంలో, పార్టీ అధికారంలో లేకపోయినా కార్యాలయం నిత్యం తెరిచి ఉండేది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యకర్తల సందడితో కిటకిటలాడేది. జెండా ఆవిష్కరణలు, సమావేశాలు, నిరసన కార్యక్రమాలు---ఇవన్నీ ఈ కార్యాలయం నుంచే నిర్వహించబడేవి. పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి ఇది కేంద్ర బిందువుగా నిలిచింది. స్థానిక సీనియర్ కార్యకర్తలు నారాయణ సేవలను గుర్తుచేసుకుంటూ, "నారాయణ అన్న లేకుండా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఊహించుకోవడం కష్టం. కష్టకాలంలో కూడా ఆయన కార్యాలయాన్ని కార్యకర్తలకు అందుబాటులో ఉంచారు. పార్టీకి ఆయన ఒక అడ్డాగా నిలిచారు," అని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కార్యాలయం తలుపులు మూసి ఉండటం, కార్యకర్తల రాకపోకలు లేకపోవడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు



రాజకీయ చైతన్యానికి కేంద్రంగా ఉన్న ఈ స్థలం ఇప్పుడు నిశ్శబ్దంగా మారడం పార్టీ పరిస్థితిని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. స్థానికంగా పార్టీ పునరుద్ధరణకు నాయకత్వం లోపం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గిపోవడం కార్యాచరణలో చురుకుదనం లేకపోవడం వల్ల కార్యాలయం కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటికైనా పార్టీ నాయకత్వం స్పందించి, కార్యాలయాన్ని తిరిగి కార్యకలాపాలతో కళకళలాడేలా చేయాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆసిఫాబాద్ మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండల సర్పంచుల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రాయి సెంటర్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా గుండి సర్పంచ్ జబరి రవీందర్, మండల అధ్యక్షుడిగా అంకుశాపుర్ సర్పంచ్ టెకం గంగారం, ఉపాధ్యక్షులుగా కాత్లే నీలబాయి, ఎకొంకర్ వినోద్, ప్రధాన కార్యదర్శిగా కొరెంగ జుగాది రావు, సహాయ కార్యదర్శిగా చిలుకూరి కళ్యాణి, ప్రచార కార్యదర్శిగా కురట్కార్ లక్ష్మీ, కోశాధికారిగా టెకం ఈశ్వరి గార్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్పంచుల ఐక్యతను బలోపేతం చేసి, వారి హక్కులను కాపాడేందుకు సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.

## దేశ అభివృద్ధికి కీలక మైన గణన ద్వారా సేక రించబడే సమాచారం ఆధారంగా

**ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు అవుతాయి**

**ఇండ్ల జాబితా,గణన సర్వే ను విజయవంతంగా చేయాలి:**

**పెంచికల్‌పేట్ మండల రెవెన్యూ అధికారి జె. తిరుపతి:**



**ఏప్రిల్ 27, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని పెంచికల్ పేట్ మండలంలో నిర్వ హిస్తున్న ఇండ్ల జాబితా, ఇండ్ల గణన సర్వేను విజ యవంతంగా చేపట్టాలని మండలరెవెన్యూ అధికారి జే.తిరుపతి ప్రజలకు సూచించారు. 3 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్లు, ఎన్యూమ రేటర్లను ఉద్దే శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇండ్ల గణన సర్వే కార్య క్రమం దేశ అభివృద్ధికి కీలకమని అన్నారు. ఈ గణన ద్వారా సేకరించ బడే సమాచారం ఆధారం గా ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడానికి వీలు ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన,నిజ మైనసమాచారం నమోదు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అందించిన మార్గదర్శకాలను సక్రమంగా పాటిస్తూ, హెచ్ఎల్ఓ,ఏపీపీవినియో గంలో నైపుణ్యం పెంపొం దించుకోవాలని తెలిపారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమ స్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్క రించుకోవాలని సూచించారు ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, గణన ప్రాముఖ్యతను వివరించి వారిసహకారంపొందాలని అదేవిధంగా సేకరించిన సమాచార గోప్యతను కచ్చితంగా కాపాడాలని ఆయన సూచించారు. సమయపాలన,క్రమశిక్షణ బాధ్యతతో పనిచేస్తే ఈ గణన సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయగలమని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లు ఖమర్, రాజకమలాకర్ రెడ్డి,సూపర్వైజర్లు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## అధికారులు ప్రణాళికలతో రక్షణతో కూడిన నిరంతరాయ ఉత్పత్తికి సిద్ధంగా ఉండాలి

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**అధికారులు ముందస్తు ప్రణాళికలతో రక్షణ చర్యలు పాటిస్తూ నిరంతరాయ ఉత్పత్తికి సిద్ధంగా ఉండాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించేందుకు ఉపరితల గనులు, భూగర్భ గనుల అధికారులతో అవసరమైన పనిముట్లు, యంత్రాల సమీకరణపై పర్చేస్ విభాగం ఆధ్వర్యంలో సమీక్షా సమావేశంను నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మెటీరియల్స్, యంత్రాల నిర్వహణ, కొనుగోళ్లు, సమీకరణపై సోమవారం జరిగిన ఈ సమావేశానికి జీఎం మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పర్చేస్ విభాగం అధికారులు, ఏరియాలోని ప్రాజెక్టు ఆఫీసర్లు, ఏజెంట్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన టార్గెట్ సాధన కోసం ఓపెన్ కాస్ట్ గనులు, భూగర్భ గనుల్లో అవసరమైన యంత్రాలు, పనిముట్లు, ఇతర సామగ్రి సమీకరణపై విస్తృతంగా చర్చించారు. మెటీరియల్స్ విషయంలో ముందస్తు ప్రణాళికలతో పని చేస్తూ రక్షణతో కూడిన నిరంతరాయ ఉత్పత్తికి సిద్ధంగా ఉండాలని జీఎం సూచించారు. మెటీరియల్స్ కొరత, యంత్రాల లోపాలు వంటి కారణాలతో ఉత్పత్తి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుని, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించాలని ఆదేశించారు. వాహనాలను అవసరాలకు అనుగుణంగా వినియోగిస్తూ డీజిల్ కొరత తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణరావు, ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఐకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, ఐకే ఓసీ గ్రూప్ ఇంజనీర్ రామకృష్ణ, ఆర్కే-5 గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య, ఆర్కే-7 గ్రూప్ ఇంజనీర్ మోహన్, ఏరియా స్టోర్ డీజీఎం మల్లేష్, వర్క్షాప్ డీజీఎం రవీందర్, పర్చేస్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీహెచ్పీ ఇన్‌ఛార్జ్ చంద్రలింగం తదితర అధికారులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**జెండా ఎగురవేసిన మండల అధ్యక్షుడు డా. అజయ్ కుమార్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 27: ప్రజా జ్యోతి** వాంకిడి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించాయి. ఆదివారం ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ డాక్టర్ పారుపల్లి అజయ్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జై తెలంగాణ.. జై జై కేసీఆర్" అనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు. అనంతరం కేసీఆర్ నాయకత్వంలో గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నాయకులు గుర్తుచేసుకున్నారు. తెలంగాణ గడ్డపై గులాబీ జెండా ఎప్పుడూ రెపరెపలాడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలు, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మాజీ సింగిల్ విండో చైర్మన్ జాబిరే పెంటూ, వాంకిడి సర్పంచ్ చూనార్కర్ సోను, మాజీ సర్పంచ్ బండే తుకారాం, బంబారా మాజీ సర్పంచ్ అయ్యూబ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నేపాజి, యువజన అధ్యక్షుడు ఎంగలి రాకేష్ కుమార్, వార్డు సభ్యులు శైలేష్, రాంశావ్ తదితరులు పాల్గొన్నారు

## బాలల భద్రత మనందరి బాధ్యత

**-మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**-దండెపల్లి ఎస్ఐ తహసీనుద్దీన్ పిలుపు**




**దండెపల్లి, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 'ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 5వ థీమ్ అయిన 'బాలల భద్రత – మాదకద్రవ్యాల నిరోధం' అనే అంశంపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తహసీనుద్దీన్ మాట్లాడుతూ.. నేటి యువత వ్యసనాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ముఖ్యంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా లేదా వినియోగించి నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంచిర్యాల భరోసా కేంద్రం ప్రతినిధులు మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చిన్నారులపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు, బాధితులకు అండగా నిలిచేందుకు భరోసా కేంద్రం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, భరోసా కేంద్రం ప్రతినిధులు, స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ అశోక్ మహుల్కర్‌కు ఘన సన్మానం

**గౌరవ డాక్టరేట్ సాధించినందుకు అభినందనలు**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27: ప్రజా జ్యోతి** లూసియానా అమెరికన్ రీసెర్చ్ యూనివర్శిటీ, పుణె నుంచి ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న భారతీయ బౌద్ధ మహాసభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలోని లుంబినీ దీక్షా భూమిలో వివిధ ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చునార్కార్ తుకారాం మాట్లాడుతూ బుద్ధిజం, సామాజిక సేవ రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా డాక్టరేట్ రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. అంబేద్కరిజం, బుద్ధిజం వ్యాప్తికి, సామాజిక సేవలో అశోక్ మహుల్కర్ చేస్తున్న సేవలే ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టాయని వివిధ సంఘాల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసదే ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రశాంత్, ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జాడే సంతోష్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఉప్రె వినేష్, ఆర్పీఐ జిల్లా నాయకుడు దుర్గం శ్యామ్‌రావు, సమతా సొసైటీ రాష్ట్ర నాయకుడు దొంగ్రీ ప్రవీణ్, భీమ్ సేన్ జిల్లా అధ్యక్షుడు చునార్కార్ రాజు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ తారు నగ్రారే, సభ్యులు దత్తు శంకర్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు

## గుండి రహదారి గుంతలమయం

**నరకయాతన అనుభవిస్తున్న గ్రామస్తులు**


**గుండి గ్రామానికి శాపంగా మారిన రోడ్డు**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 27: ప్రజా జ్యోతి** గుండి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక పూర్తిగా అధ్వానంగా మారింది. గుంతలతో నిండిపోయిన ఈ రహదారి ప్రజలకు ప్రమాదకరంగా మారి, నిత్య జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. రోజూ ఈ రహదారిపై ప్రయాణించే రైతులు, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కంకర బయటకు రావడంతో వాహనాల నియంత్రణ కష్టమవుతోంది. కొన్నిచోట్ల లోతైన గుంతలతో వాహనాలు దెబ్బతింటున్నాయి. ఎండాకాలంలో ఎగిరే దుమ్ముతో పిల్లలు, కార్మికులు శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితి మరింత దారుణం. గర్భిణులు, వృద్ధులు ఆసుపత్రికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్స్‌లు సైతం సమయానికి చేరుకోలేకపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## విధులలో నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శి సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఏప్రిల్ 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విధులను నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె హరిత పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని చింతలమానె పల్లి మండలం గంగాపూర్ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారించగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్ల బిల్లుల చెల్లింపులలో నిర్లక్ష్యం వహించి నిధుల ను పనిచేసిన వారికి కాకుండా ఇతరులకు చెల్లించడం జరిగిందని ఇట్టి విషయం నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ మేరకు సదరు పంచాయతీ కార్యదర్శిని విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామపంచా యతిలో అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపు,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శు లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పనులపై ఉన్నత స్థాయి సమీక్ష




**ఆసిఫాబాద్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణాల పురోగతిని వారు సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీలు నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదనంగా, రెవిన్యూ శాఖ స్పెషల్ సెక్రటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సమీక్షలో భాగంగా ఇండ్ల నిర్మాణ పనుల వేగం, నిధుల వినియోగం, లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు వంటి అంశాలపై చర్చించారు. పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు.

# లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఎరువులు సరఫరా చేయాలి, ఎఫ్.ఎల్.ఓ, విధానం అమలు చేయాలి

రవాణా చార్జీల మోపు ఇవ్వాలి,డీలర్ల సహనాన్ని బలవంతంగా భావించవద్దు

ఎరువుల కంపెనీల, రాష్ట్ర ప్రభుత్వ అన్యాయ విధా నాలకు వ్యతిరేకంగా ఫర్టి లైజర్ షాప్స్ బంద్ హెచ్చరిక మాత్రమే:బి

తమ సమస్యలను వెంటనే పరిష్కరించి డిమాండ్ లను నెరవేర్చాలి:

లేని పక్షంలో మరింత తీవ్రమైన ఆందోళనలు అనివార్యం చేస్తాం:సిర్పూర్ (టి) ఫర్టిలైజర్, డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్:

**ఏప్రిల్ 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతి నిధి ప్రజాజ్యోతి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలో ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను సంపూర్ణంగా బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఎరువుల కంపెనీలు, ప్రభుత్వ అన్యాయ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సిర్పూర్(టి) మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్దషాపులను సంపూర్ణంగా బంద్ పాటించామని అన్నారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తూ ఫర్టి లైజర్ వ్యాపార వాణిజ్య కార్యకలపాలు వ్యాపార సముదాలను బంద్ పాటించి ఎరువుల సరఫరా పై ఎఫ్.పి.ఎల్, విధానాన్ని అమలు చేయాలని, లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఫర్టి లైజర్స్ ఫెస్టిసైడ్స్, ఫీడ్స్ డీలర్లతో కలిసి సిర్పూర్ (టి)ఫర్టిలైజర్ అసోసియే షన్ మండల అధ్యక్షులు మారుతి మాట్లాడుతూ.. ఎఫ్ఓఎల్ ఇవ్వకపోవడం వల్ల డీలర్లపై భారీ ఆర్థిక భారం




పడుతుందని అన్నారు.అవసరం లేని సరుకులను బలవంతంగా మోపడంతో దోపిడీకు గుర వుతున్నామని అన్నారు. ఫెర్టిలైజర్ డీలర్ల సహనా న్ని బలహీనతగా భావించ వద్దని సూచించారు. రవాణా చార్జీలు మోపు ఇవ్వాలని కోరారు. లింక్ ప్రొడక్ట్స్ లేకుండా ఎరువు లు సరఫరా చేయాలని అన్నారు.ఎఫ్ఓఎల్ విధా నాన్ని వెంటనే అమలు చేసి లింక్ ప్రొడక్ట్స్ బల వంతున్ని పూర్తిగా నిలిపి వేయాలని అన్నారు.ఎరు వుల కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వం గమనించి తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని హెచ్చరించారు.లేనిపక్షంలో మరింత తీవ్రమైన ఆందోళనలు అనివార్యం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ,ఎరువుల కంపెనీలను హెచ్చరించారు.తమరిని ఇప్పటికైనా అర్థం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించి డిమాండ్లను వెంటనే నెరవేర్చి ఫర్టిలైజర్ డీలర్లను ఆదుకోవాలని, ఎరువుల కంపెనీలను, రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు.ఈ కార్యక్ర మంలో సిర్పూర్(టి) మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ డీలర్లు ఖాజా,మారుతి,రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.

## కెరమేరీలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కెరమెరి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని కెరమెరి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని వేడుకలను నిర్వహించారు. గత రెండున్నర దశాబ్దాలుగా పార్టీ సాధించిన విజయాలు, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో మరియు రాష్ట్ర పునర్నిర్మాణంలో పార్టీ పోషించిన పాత్రను వక్తలు స్మరించారు. "జై తెలంగాణ.. జై కేసీఆర్" నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాల యంలో ప్రజావాణి లో ప్రజా ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను స్వయంగా విని చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని పోలీస్ అధికారు లకు ఆదేశించిన కొమురం భీం జిల్లా ఎస్పీ నితిక పంత్



**ఏప్రిల్ 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ప్రజల నుండి ప్రజా ఫిర్యాదులు స్వీకరిం చారు. ఫిర్యాదు దారుల సమస్యలను స్వయంగా విని,చట్టప్రకారం త్వరి త గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించా రు.ఈ కార్య క్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించా రు.సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోవాలని,ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు.జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

## ఇచ్చోడలో ఘనంగా బిఆర్ఎ స్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇచ్చోడ రూరల్, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి)**తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 25 వ సంతాలు పూర్తి చేసుకొని 26 వ వసంతం లోకి అడుగు పెడుతున్న ఈ శుభ సందర్భంలో బి.ఆర్.ఎస్.మండల కన్వీనర్ ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక తె లంగాణ తల్లి విగ్రహం వద్ద ఈ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఇచ్చోడ మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు కృష్ణా రెడ్డి పార్టీ జెండాను ఎగరవేసి, శుభాకాంక్ష లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలం గాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా స్థాపించబడిన బీఆర్ఎస్ పా ర్టీ తెలంగాణ ఆత్మగౌరవం కో సం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్వాడే రమేష్, నరాల రవీందర్, సాబీర్, అరుగుల గణేష్ , ప్రవీణ్, మైల మహేష్ ,చాహా కటి అభిమాన్, మనోహర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజా గస్తీ నివారణ పైన అవగాహన కార్యక్రమం




**సోన్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** మండలంలోని కడ్తాల్ గ్రామంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఆదేశాల మేరకు "గంజా గస్తీ" లో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామములో గంజాయి -నివారణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గంజాయి అలవాటు వలన కలిగే నష్టాల గురించి తెలియచేయడం జరిగింది. తల్లితండ్రులు పిల్లల పైన దృష్టి సారించి, వారి కదలికల పైన నిఘా ఉంచాలని చెప్పడం జరిగింది. గంజాయి రవాణా గురించి ఎలాంటి సమాచారం అయిన వెంటనే పోలీస్ లకి తెలియచేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో సోన్ ఎస్సై కె గోపి ఏఎస్ఐ సాజీత్,హెడ్ కానిస్టేబుల్ జనార్దన్ నాయక్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కడ్తాల్ గ్రామ యూత్ పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 27, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌గా ఇటీవల నియమితులైన దుర్గం కాంతిని సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, సీనియర్ న్యాయవాది భుజంగరావు, నటేశ్వర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు దుర్గం ఎల్లయ్య, పొట్టల నాగరాజు తదితరులు ఘనంగా సన్మానించారు.ఆయనకు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ, దళిత సామాజిక వర్గం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన కాంతిని అభినందించారు. దళితులు, ఎస్టీలు మరియు నిరుపేద కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వడదెబ్బతో యువతి మృతి: లక్కంపూర్ (జి ) గ్రామంలో విషాదం



**నేరడిగొండ, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :**మండలంలోని లక్కంపూర్ (జి) గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి ఆత్రం విమల (20) అనే యువతి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆత్రం భీమ్రావు కుమార్తె విమల ఆదివారం రోజున కూలి పనికి వెళ్ళింది. పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత సోమవారం ఉదయం ఆమెకు తీవ్రమైన జ్వరం రావడంతో మంచంపై నుంచి లేవలేని పరిస్థితికి చేరుకుంది. గమనించిన స్థానికులు విమల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించేందుకు ఆటోను ఏర్పాటు చేశారు. అయితే ఆటో ఎక్కించిన కొద్దిసేపటికే విమల స్పృహ కోల్పోయి, కాళ్ళు చేతులు కదపలేని స్థితికి చేరుకుంది. పరిస్థితి గమనించిన స్థానికులు ఆటోను తిరిగి గ్రామానికి తీసుకువచ్చారు. అప్పటికే విమల మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. పెళ్లి ఈడుకు వచ్చిన కూతురు కళ్ళముందే వడదెబ్బతో ప్రాణాలు విడవడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ ఘటనతో లక్కంపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పెరుగుతున్న ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని

**పెంచికల్పేట్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించిన**

**మండల అధ్యక్షులు బిట్టి శ్రీనివాస్:**



**ఏప్రిల్ 27, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్పేట్ మండలంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు బిట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెంచికలపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ..25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రాష్ట్ర సాధన, తెలంగాణ పునరనిర్మాణం లొ తెలంగాణ పురోగతి సాధించాలంటే తెలంగాణ రాష్టానికి శ్రీరామ రక్షా బిఆర్ఎస్ పార్టీ అని మండల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి, సర్పంచులు పోరితేట్టి వెంకటేష్, జాజి మొగ్గ శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఉపాసి సంజీవ్, పాలే సుధాకర్, మేకల ఇస్తారీ, పొట్టే సత్యనారాయణ, నాయకులు ఆత్రం సిద్దు, కిరణ్, కైరత్, రాకేష్ నరేష్,షరీఫ్,వెంకటి, అంజన్న, సధశివ, గోపాల్, రమేష్ యువకులు రైతు నాయకులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ ఏ పి ఓ జాదవ్ వసంత్ రావు**



**ఉట్నూర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )**ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏపిఓ జాదవ్ వసంత్ రావ్ అన్నారు. సోమవారం కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.జైనూర్ మండలం జాడుగుడా గ్రామానికి చెందిన సిడం దేవరావు తన ఏద్దు మరణించడం కారణంగా ఆర్థిక సహాయం కల్పించామని, ఉట్నూర్ మండలం రాంజీ గూడ గ్రామానికి చెందిన సోయం జైతు తనకి రైతు భరోసా కొరకు అర్జీ కోరారు.నార్నూర్ మండలం తడిహత్నూర్ గ్రామానికి చెందిన పవర్ జ్యోతి తనకి వైద్యం కొరకు ఆర్థిక సహాయం మంజూరు కల్పించామని అర్జీ కోరారు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి అంబాజీ జాదవ్, పివీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్, ఏజెన్సీ విద్యాశాఖ అధికారి గోడం చందన్ ఐటిడిఏఈఈ తా నాజీ, సంబంధిత అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఇబ్బంది లేకుండా చర్యలు

**సాంగ్విలో 9 మంది మేట్ల నియామకం**



**కేరమేరి ఏప్రిల్ 27ప్రజా జ్యోతి** కెరమెరి మండలం సాంగ్వి గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు సక్రమంగా జరిగేందుకు 9 మంది మేట్లను నియమించారు. సర్పంచ్ కార్పెత విమలబాయి అధ్యక్షతన సోమవారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. గ్రామంలో ప్రస్తుతం 460 మంది కూలీలు ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పనుల పర్యవేక్షణ కోసం 9 మంది మేట్లను నియమిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిడాం హీరు, మాజీ సర్పంచ్ మొహర్లే బాపూరావు, నూతనంగా నియమితులైన మేట్లు పాల్గొన్నారు.

## యువతకు గొప్ప వరం ఆఫ్టర్ కేర్

**జిల్లా సంక్షేమ అధికారి మిల్కా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 27,( ప్రజా జ్యోతి)**చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ల నుం డి 18 ఏళ్లు నిండి బయటకు వచ్చే యువత సమాజంలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆఫ్టర్ కేర్' కార్యక్రమం ఒక గొప్ప వర మని జిల్లా సంక్షేమ అధికారి మిల్కా పేర్కొన్నారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిల్కా మాట్లాడుతూ అనాథ యువత 18 ఏళ్లు నిండిన తర్వాత ఒంటరితనం, అభద్రతా భావానికి గురికాకుండా వారికి సామాజికంగా, మానసిక ధైర్యాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. సొంత ఇళ్లు లేని యువతీ యువకులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో సురక్షితమైన నివాస సౌకర్యం కల్పించడం తో పాటు, వారి ఆసక్తిని బట్టి వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ ఇప్పించి నైపుణ్యాలను మెరు గుపరుస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం యువత ఉపాధి లేదా స్వయం ఉపాధి పొం దేలా ప్రభుత్వం రుణసదుపాయాలు, ఇతర ప్రోత్సాహకాలను అంది స్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని, జిల్లాలోని సీసీఐల నుంచి బయటకు వచ్చిన అర్హులై న యువత, సంబంధిత స్వచ్ఛంద సంస్థలు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గలవారు ఆదిలాబాద్‌లోని జిల్లా బాలల సంరక్షణ యూనిట్ కార్యాల యంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్, టీబీ నియంత్రణ అధికారి సుమలత, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్, సైకియాట్రిస్ట్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొని పథకం అమలుపై తమ సూచనలు చేశారు.

# ఆదివాసుల పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని ఐటిడిఏ ముందు ధర్నా, ర్యాలీ

## ఏపీ ఓ కు వినతిపత్రం ఇచ్చిన గ్రామీణ పేదల సంఘ నాయకులు



**ఉట్నూర్, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )** ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పలు డిమాండ్లతో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉట్నూరు ర్యాలీ నిర్వహించి ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘ నాయకులు ఉట్నూర్ ఐటీడీఏ ఏపీవో వసంతరావు,కు పి వి టి జి ఎ పి ఓ ఆత్రం భాస్కర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని ఏపీఓ వసంతరావు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వెంకటాద్రిలు మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి ఆదివాసీల సమస్యలపై పోరాటాలు చేయడం జరుగుతుందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. ఆదివాసులకు న్యాయం జరిగే వరకు గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తేనే ఉంటామని వారు పేర్కొన్నారు.అభివృద్ధి పేరుతో పర్యావరణ పేరుతో అడవుల సంరక్షణ పేరుతో హరితహారం పేరుతో గిరిజనుల భూములలో మొక్కలు నాటడం కందకాలు తవ్వడం వంటి చర్యలతో పోడు రైతులవారి సాగు భూముల నుండి తరిమి వేయడానికి ప్రయత్నిస్తున్నరు. 1/70 గిరిజన చట్టం కాని 2006 నాటి అడవి హక్కు చట్టం ఏవి అమలుకు నోచుకోవడం లేదు సరి కదా ప్రతి సంవత్సరం పోడు వ్యవసాయం చేసే గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ పోలీస్ బలగాలుల దాడులతోనే వారికి తొలకరి ప్రారంభమవుతున్నది. ప్రతి సంవత్సరం దినదిన గండంగా నడుస్తున్నది. దానితోపాటు ఏజెన్సీ ప్రాంతంలో కొన్నిచోట్ల టైగర్ జోన్ నిర్మించేపేరుతో అడవి దావునఉన్న అనేక గ్రామాల ప్రజలను ప్రభుత్వాలు అనేక ఎత్తుగడులతో మోసగించి మభ్యపెట్టి గ్రామాలను ఖాళీ చేయించి ప్రజలను రోడ్డుపడేసి పెద్ద పులులకు వసతి కల్పించాలని. చూస్తున్నాయి. దానితో పాటు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగివున్న కూడా గతంలో రైతుబంధు క్రాప్ లోను వచ్చినా కూడా 30 సంవత్సరాల పైగా సాగుచేస్తున్న భూముల నుండి సైతం గిరిజనులను ఖాళీ చేస్తున్నారు. 1/70 గిరిజన చట్టం ప్రకారం కోర్టులో గిరిజనులకు అనుకూలంగా జడ్జిమెంట్ అయిన భూముల విషయంలో పంచనామాలు చేసిఆభూములను గిరిజనులకు అప్పచెప్పవలసిన రెవెన్యూ శాఖ వారు సంవత్సరాల తరబడి ఏ చర్యలు తీసుకోవడం లేదని, ఆదివాసుల భూములకు ఎవరైనా అడ్డస్తే తిరుగుబాటు చేస్తామని వారు హెచ్చరించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గిరిజనులకు త్రీఫేస్ విద్యుత్ ఇందిరమ్మ ఇల్లు రోడ్డు సౌకర్యం కల్పించాలనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కుటికెల శంకర్ ఉపాధ్యక్షులు సిడం ధర్మం. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు ఎనుముల నరసయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సంధ్యారాణి, జిల్లా నాయకులు బోడా కిషన్ . రాజమౌళి. మల్లేష్ గౌడ్. ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాగ్మారీ సంబాజీ. గణేష్. అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సోయం జుగాధిరావు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు గోపి చంద్రయ్య. మామిడి నాగరాజు. దుర్గం మల్లేష్. దుర్గం మున్నయ్య. దర్శనాల మల్లేష్. బాలసాని మల్లేష్ గౌడ్. వేడ్మా నాగరావు కుడ్మేత భగవంతరావు. గుడి కందుల రవి. సీట్ల ఎల్లయ్య ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పురోగతిపై**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రుల సమీక్ష**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 27 ,( ప్రజాజ్యోతి ).** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవ ప్రతీక. నిర్మాణ ప్రక్రియలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దు. ఏ ఒక్క ఫైలు కూడా అధికారుల వద్ద వారం రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు అని స్పష్టం చేశారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే అధికారులను డిప్యుటేషన్‌పై తెచ్చుకొని పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. ప్రతి దశలోనూ పనులను 'క్లోజ్లీ మానిటర్' చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని ( బేస్మెంట్ లెవెల్) స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణం అందేలా చర్యలు తీసుకోవాలని, దశల వారీగా హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరయ్యే నిధుల ద్వారా రుణం తీర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీలు గడ్డం నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొని జిల్లాలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఇళ్ల మంజూరు, పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బోథ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ ది అని పేర్కొన్నారు. అలాగే సబండ వర్గాలకు సమన్యాయం చేకూర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, ప్రకాష్ రెడ్డి, సదాశివ్, రవీందర్, గంగయ్య జగన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కొండయ్య, రాజు, సోయల్, సాయన్న, జనార్ధన్, హరీష్ రెడ్డి, మూస, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 27 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సోన్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పార్టీ ఆదేశానుసారంగా భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సోన్ మండల్ ఇంచార్జ్ ఓరుగంటి ప్రకాష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ప్రజలకు వ్యతిరేకత పెరిగిందని, ప్రజలు మళ్లీ కెసిఆర్ నే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని,కెసిఆర్ పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ మెంబర్స్, రాజేశ్వర్, బక్కూరి రవి, పోశెట్టి,కొప్పుల వెంకన్న, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమసార తయారు చేసే స్థావరాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ శాఖ



**ఖానాపూర్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి)** అక్రమంగా నాటు సారుద నాటు సారా తయారు చేస్తున్న పావురాన్ని ఇన్స్పెక్టర్ రంగస్వామి ఆధ్వర్యంలో ఎస్సై అభిషేక తో పాటు పలువురు దాడి చేసి నిర్మల్ జిల్లాలోని కడెం మండలంలక్ష్మి సాగర్ తండా శివారు అటవీ ప్రాంతంలో సోమవారం ధ్వంసం చేశారు అక్రమంగా నాటుసారాయి తయారీ జరుగుతోందనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో భాగంగా, అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టగా, మొత్తం 28 ప్లాస్టిక్ డ్రమ్‌లు (ప్రతి ఒక్కటి సుమారు 100 లీటర్ల సామర్థ్యం) లో నానబెట్టిన బెల్లం పానకం నిల్వ ఉంచినట్లు గుర్తించారు. అదే ప్రదేశంలో అక్రమంగా నాటుసారాయి తయారీకి ఉపయోగిస్తున్న రెండు భట్టీలు కూడా గుర్తించబడ్డాయి. అదనంగా, అక్కడే సుమారు 25 లీటర్ల నాటుసారాయి సిద్ధంగా ఉన్నట్లుఎక్సైజ్ అధికారులు తెలిపారు దాడి సమయంలో నిందితుడు అధికారులను గమనించి అక్కడి నుంచి పరారయ్యాడని అయితే విచారణలో, నిందితుడు బుక్య గంగారాం (వయస్సు 35 సంవత్సరాలు), నర్సాపూర్ గ్రామానికి చెందినవాడిగా గుర్తించబడిందని అన్నారు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు.ఈ దాడిలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామి ఆధ్వర్యంలో, ఎస్ఐ అభిషేకర్, సిబ్బంది నర్సయ్య, ఉత్తమ్, గంగారాం, సురేష్ పాల్గొ న్న తదితరులు పాల్గొన్నారు అక్రమ మద్యం తయారీ రవాణాపై ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని, ప్రజలు అక్రమసారా కార్యకలాపాలపై దృష్టి సారించి సమాజాన్ని అనారోగ్య పాలు చేస్తున్న దానిపట్ల సమాచారం అందించాలని సమాచారాన్ని గోపయ్యంగా ఉంచబడుతుందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామి తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 27 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ మండలం ఎల్లపల్లి గ్రామంలో జరగాల్సిన ఒక బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించి, సమయానికి చేరుకొని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్య వివాహ నిరోధక చట్టం-2006' ప్రకారం18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకి వివాహం చేయడం నేరం అని వివరించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం వారి విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. బాల్య వివాహాన్ని అడ్డుకున్న వారిలో జిల్లా బాలల సంరక్షణ అధికారిణి దేవి, మురళి, సూపర్వైజర్ మంగళ, సమన్వయకర్తలు నల్ల గంగాధర్, సుప్రియ, శ్రీదేవి, పద్మావతి, తదితరులు ఉన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడితో ఆడే గజేందర్ భేటీ



**నేరడిగొండ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఆడే గజేందర్ అధ్యక్షుడికి వివరించారు. ముఖ్యంగా బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్న తీరును వివరించగా, పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి సమన్వయంతో ముందుకు సాగాలని మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సూచించారు.నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు గజేందర్ తెలిపారు.

## గోమాతను జాతీయ ఆవుగా గుర్తించాలి



**ఉట్నూర్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )** గోమాతను జాతీయ అవగా గుర్తించాలని కోరుతూ సోమవారం గోమాత రక్షక అభియాన్, ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను హిందూ ఉత్సవ సమితి నాయకులు బిజెపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోమాతని రక్షించాలి గోమాత సేవ చేయాలి గోమాతని జాతీయ ఆవు. ఈ కార్యక్రమంలోగోరక్ష ప్రముకులు,టి గోపాల్ సింగ్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కొండెరి రమేష్, ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సూర్యవంశీ యోగేశ్వర్, రామగిరి శ్రీనివాస్, పెంట కైలాష్, విజయ్, మోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా.గోరక్ష ప్రముఖ టి గోపాల్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపతి మురుము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గవర్నర్, రేవంత్ రెడ్డి కి సంతకాల స్వీకరణ పత్రాలు పంపించి అమలు జరిగేలా చూడాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**ఐటీడీఏ ఏ పి ఓ వసంత్ రావు**



**ఉట్నూర్, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)**ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఐటీ డీ ఏ ఏపీవో వసంతరావు ఆదేశించారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అం దిన దరఖాస్తులపై క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరి ష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసు కోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ఏపిఓ వసంత్ రావ్ అన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు. జైనూర్ మండలం జా డుగుడా గ్రామానికి చెందిన సి డాం దేవరావు తన ఏద్దు మర ణించడం కారణంగా ఆర్థిక స హాయం కల్పించాలని, ఉ ట్నూర్ మండలం రాంజీ గూడ గ్రామానికి చెందిన సోయం జై తు తనకి రైతు భరోసా కొరకు అర్జీ కోరారు. నార్నూర్ మండ లం తడిహత్నూర్ గ్రామానికి చెందిన పవర్ జ్యోతి తనకి వైద్యం కొరకు ఆర్థిక సహాయం మంజూరు కల్పించాలని అర్జీ కోరారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలు పింఛ న్, ఇందిరమ్మ ఇళు రైతు భరోసా, స్వయం ఉపాధి పథకా ల మంజూరు, వ్యవసాయ, రె వెన్యూ శాఖలకు సంబంధిం చిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నా రు.

## నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి తిరుమల**



**ఇచ్చోడ, ఎప్రిల్ 27 (ప్రజా జ్యోతి)**అమాయక రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి తిరుమల హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల టాస్క్ ఫోర్స్ ఆధ్వ ర్యంలో విత్తన, ఎరువులవ్యా పారులకు అవగాహన సమా వేశం నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి మండల వ్యవసా యధికారి తిరుమల అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లైసెన్స్ కలిగిన డీలర్లే రైతులకు విత్త నాలు, ఎరువులు విక్రయిం చాలని స్పష్టం చేశారు. నాసి రకం లేదా రైతులను మోస గించే విధంగా విత్తనాలు, ఎరువులు అమ్మిన పక్షంలో సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. అలాగే, విత్తన కంపెనీలు తమ ఉత్పత్తులను డీలర్లకు సరఫరా చేసే ముం దు తప్పనిసరిగా సోర్స్ సర్టిఫి కెట్‌ను లైసెన్స్ పొందిన విత్తన డీలర్లకు ముందస్తుగా అంద జేయాలని సూచించారు. ఇది నాణ్యత ప్రమాణాలను నిర్ధారించ డంలో కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జే. రమేష్, పోలీస్ విభాగానికి చెందిన బీ. ఈశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో స్వర్ణకారుడి మృతి



**ఖానాపూర్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్‌కు చెందిన తుమ్మనపల్లి వెంకటాద్రి అనే స్వర్ణకారుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు మధ్యతరగతి కి చెందిన స్వర్ణకార కార్మికుడు వెంకటాద్రిమృతితో శివాజీ నగర్‌లో దుఃఖసాగరంలో మునిగిపోయింది మృతుడికి భార్య ఓ కుమారుడు కూతురు ఉన్నారు యువకుడుమృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం తెలియజేశారు రెక్క అడితేగాని బుక్కడిని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని స్వర్ణకార సంఘం కోరుతోంది

# తెలంగాణ రాష్ట్రం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలు సహించం

### మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

### ఆదిలాబాద్ లో ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల వైఖరిని సహించేది లే దని, ఆ కుట్రలను తిప్పి కొడ తామని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జో గురామన్న అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ను ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నాయ కులు సోమవారం ఘణంగా జరుపుకున్నారు. తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 25 వసంతాలు పూర్తి చేసుకొని 26 వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భంలో మాజీ మంత్రి జోగు రామన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా తెలంగాణ తల్లికి పూల మాలలు వేసి, నినాదాలతో కార్యాలయం మార్మోగింది. అ నంతరం పార్టీ కార్యాలయంపై జెండాను ఎగురవేసి, కార్యక ర్తలతో కలిసి వేడుకలను ఆ నందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా స్థాపిం చబడిన బీ ఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రంపై మోదీ, కేంద్ర ప్రభుత్వం, తో పాటు చంద్రబాబుతో చేతులు కలిపిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీ సేలా కుట్రలు పన్నుతున్నారని అన్నారు. పార్లమెంటు వేదికగా తెలంగాణపై విషం చిమ్మడం



జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయ కత్వంలో సాధించుకున్న తెలంగాణను కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు నడవాలి అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించిన పురోగ తిపై నేడు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జీర్ణించుకోలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసేం దుకు కుట్రలు పన్ను తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, దాసరి రమేష్, మెట్టు ప్రాహ్లాద్, గంద్రత్ రమేష్, యూనిస్ అక్బాని, కస్తాల ప్రేమల, స్వరూప రాణి, బొడగం మమత, కరుణ, సేవ్వా జేగదీష్,సలీమ్ ధమ్మాపాల్ పరమేశ్వర్ అప్కామ్ గంగయ్యా,తదితరులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ విభాగంలో నూతన ఎస్సైగా బి. ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు పూల మొక్క అందజేసిన నూతన ఎస్సై**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)**కామారెడ్డి నుండి ఆదిలాబాద్ కు బదిలీపై వచ్చిన బి. ప్రవీణ్ కుమార్ ఫింగర్ ప్రింట్ విభాగం లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆ యన సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్‌ను మర్యాద పూర్వ కంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచనలు ఇచ్చారు. ఫింగర్ ప్రింట్ విభాగం దర్యాప్తుల్లో కీలక పాత్ర పోషిస్తుందని, ఆధునిక సాంకే తిక పరిజ్ఞానాన్ని వినియోగి స్తూ సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. నేరస్తులను త్వరితగతిని పట్టుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు.ఇప్పటివరకు ఫింగర్ ప్రింట్ విభాగంలో పనిచేసిన ఎస్సై పి. శ్రీనివాస్ మెదక్ ఫింగర్ ప్రింట్ బ్యూరోకు బదిలీ అయ్యా రు.

## నూతన ఎమ్మెల్సీలను సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)**ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర మంత్రి అజారు ద్దీన్ ని సోమవారం రాష్ట్ర లై బ్రరీ చైర్మన్ రియాజ్, ఆదిలా బాద్ డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క లతో కలిసి మర్యాద పూ ర్వకముగా కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శాలువా కప్పి ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మల్లెపూ ల సత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ ఆదిలాబాద్ జిల్లా అ ధ్యక్షులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళ లోకానికి మోసం

రానున్న రోజులు మనవే
అడుగు అడుగున గులాబీ పార్టీ కి అండగా నిలిచి కార్యకర్తలు
మండల నాయకులు ఓరగం టి పెంటన్న ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సిరికొండ, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)** మహాలక్ష్మి పథకంతో మహిళ లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఓ రగంటి పెంటన్న అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. దీనిని పుర స్కరించుకుని కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.పాతికేళ్ళు చేసుకుని 26 సంవత్సరంలో అడుగు పెడుతున్న టిఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్ర సంక్షేమ కోసం విరామం ఎరుగని పోరాటము చేయాల్సి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరగంటి పెంటన్న, సూర్యకాంత్ రోహిదాస్ సుర్యకాంత్ విజయ్ కుమార్, అమృత్‌రావు, ఎక్బుల్, చందు, మల్లేష్, ఉద్యమ నాయకుడు షేక్ రంజాని అన్నారు. సోమవారం సిరికొండ మండల కేంద్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గులాబీ జెండాను ఎగరవేశా రు. పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 2001 నుండి 2014 వర కు ఎన్నో ఒడి దోడుకులను ఎ దుర్కొని సమ్మక్క కుట్రలను చేదించి స్వరాష్ట్రం సాధించిన కెసిఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత వనరులు సమకూర్చుకోవడానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు కేంద్రం అడుగున వివక్ష చూపిందన్నారు అధికారంలో ఉన్న తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ పోరాట పంథాను సీఎం హోదాలోశ కొనసాగారని తెలంగాణలో మీటర్లు పెట్టాలంటూ కేంద్రం ఆదేశాలు ఇస్తే ముఖ్యమంత్రిగా కేంద్రాన్ని సైతం వ్యతిరేకించిన ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల




చంద్రశేఖర రావు అని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఘనవిజయం సాధించి అధి కారం చేపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపడతామని చెప్పి మభ్యపెట్టి ప్రజల ఓట్లను దండుకున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హా మీలు నెరవేర్చాలని, నెర వేర్చకుంటే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమా లతోపాటు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రచారం చేస్తామని అన్నారు. కార్యకర్తలు నాయకులు అందరు కలిసికట్టుగా పని చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో గులాబీ జెండా గ్రామ, గ్రామాన ఎగర వేయాలని, కార్య కర్తలకు తెలిపారు. వచ్చే రో జులు మనవే కాబట్టి కార్యకర్తలు ఇంకా కసితో కష్టపడాలని నాయకులు కార్యకర్తలు కలిస్తే ఒక సైన్యంగా ఏర్పడి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్ని కల్లో గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచులు విజయ్ కుమార్, లక్ష్మణ్ రావు, సూ ర్యకాంత్, సూర్యకాంత్, ఉప సర్పంచ్ సునీల్, మాజీ ఎంపీ టీసీ సభ్యులు రాజారాం, ప ట్టణ అధ్యక్షులు మల్లేష్, భీమ్ రావు పటేల్, పాండుగూడ పటేల్ భీమ్రావు,గంగన్న,రాజు, లక్ష్మన్, స్వామి, విజయ్ ప్రభాకర్ పటేల్, గణేష్, నర్సింలు, గంగన్న, రమేష్, కృష్ణయ్య మల్లారెడ్డి సుద్దం, మల్లేష్, సురేందర్ ఆడెల్లు, నర్సింలు, బిలాల్, ఇర్బల్ గంగన్న, పోశెట్టి, రాజేష్, సోమయ్య, లస్మన్న, బాలాజీ, నర్సయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బోథ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ పార్టీ ఆవిర్భావ దినో త్సవ వేడుకల సందర్భంగా సోమవారం బోథ్ మండలం పిప్పి ల్ దారి గ్రామంలో 25 వసంతాలు పూర్తి చేసుకుని 26వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బందారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా స్థాపించినబడిన బిఆర్ఎస్ పార్టీ కోసం పాటుపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిప్పల్ దారి సర్పంచ్ మెస్రం అనసూయ కిట్టు , ఉప సర్పంచ్ బందారి స్వామి,పటేల్ లక్ష్మణ్ రావ్, మాధవి నగేష్, గంగారెడ్డి, యశ్వంత్ రావ్, వి.నగేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ,పిసిసి ఆధ్వర్యంలో కమిటీల నిర్మాణం,

భవిష్యత్ కార్యాచరణ పై గాంధీ భవన్ లో సమావేశం
పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి )** ఏఐసీసీ పీసీసీ ఆధ్వర్యంలో కమిటీల నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ పై కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్లో సమావేశం సోమవారం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు ఎఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ జీ, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ గార్లతో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఏ ల పనితీరు,జిల్లా,మండల కమిటీ నిర్మాణం భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్లి మొదటి సమావేశం ఇందిరా భవన్ లో , రెండోవ సమావేశం గాంధీ భవన్ కాన్ఫరెన్స్ రూమ్ లో పార్లమెంట్ వారిగా 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశంలో పార్టీ నిర్మాణం , జిల్లా అధ్యక్షులు పని తీరు తదితర అంశాలపై సమావేశం జరిగింది టిపిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ పటిష్టంగా సోషల్ మీడియా పటిష్టంగా మెలిగి ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్నతప్పుడు ప్రచారాలను బలంగా తిప్పికొట్టాల న్నారు , సీనియర్ కాంగ్రెస్ , పార్టీ కష్టకాలంలో ఉన్న నాయకుల కు నామినేటెడ్ , పార్టీ పదవులకు సిఫారసు చేయాలి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పైన సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్స్, జిల్లా అధ్యక్షులు ఎస్ ఎస్ ఏ అసెంబ్లీ కోఆర్డినేటర్స్ రాష్ట్ర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలోని పలు అం శాలను పార్టీ ప్రతిష్టను జిల్లాలో పెంపొందే విధంగా చూస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఈ సందర్భంగా అన్నారు

# అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు



మున్సిపల్ చైర్మన్ బందారి అనుష సతీష్



**ఆదిలాబాద్ టౌన్, ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీలో విద్యుత్ స మస్యలు లేకుండా వాటి పరి ష్కారమే లక్ష్యంగా పని చే యాలని అని మున్సిపల్ చైర్పర్సన్ బందారి అనుష సతీశ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ బందారి అనుష సతీశ్ వి ద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీ ర్లు (ఏఈ) వినోద్, సదానందం లతో మున్సిపల్ డిఈ కార్తీక్ , ఏఈ నితిన్ , కిరణ్ లతో కలి పి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత పది రోజు లుగా మున్సిపల్ వార్డ్ ఆఫీస ర్లు, మున్సిపల్ ఎలక్ట్రిసిటీ అ ధికారులు పట్టణంలోని 49 వార్డులలో అవసరమైన రిక్వైర్మెంట్లను ఎలక్ట్రిసిటీ విద్యుత్ అధికారులకు ఇచ్చారు. పట్ట ణంలోని పలు వార్డుల్లో నెల కొన్న విద్యుత్ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.వీధి దీపాల నిర్వహణ లో భాగం గా పట్టణంలోని ప్రధాన రహ దారులతో పాటు అంతర్గత వీ ధుల్లో స్ట్రీట్ లైట్ థర్డ్ వైర్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. విలీన గ్రామపంచాయతీ ప రిధిలలో థర్డ్ వైరు నిర్వహణ కొరకు మున్సిపాలిటీ నుండి డబ్బులు చెల్లించడానికి సిద్ధం గా ఉన్నామని తెలిపారు. ప్ర మాదకరంగా ఉన్న పాత వి ద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని వంకర పోల్స్ , డ్యామేజ్ పోల్స్ , మధ్యలో ఉన్న పోల్స్ లూస్ వైర్లు ,లో వోల్టేజ్ ఉన్న ప్లేస్ లలో అడిషనల్ ట్రాన్స్ఫా ర్మర్ల గురించి చర్చించి 49 కాల నీలో నుండి వచ్చిన పూర్తి వివరాలను అధికారులకు సమర్పించారు.వీటన్నింటినీ అతి త్వరలో పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా లో తట్టు ప్రాంతాల్లో వేలాడుతు న్న విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూ డాలన్నారు. మున్సిపల్, వి ద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరు గైన సేవలు అందించాలని కో రారు. ప్రజల ఫిర్యాదులపై త క్షణమే స్పందించాలని అధి కారులకు చైర్పర్సన్ స్పష్టమై న ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు,ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.